# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 15-08-2025 పేజీలు : 8


# కిశోర బాలికల పొదుపు మంత్రం



-15-18 ఏళ్ల బాలికలతో ఎస్‌హెచ్‌జీల ఏర్పాటు -వృద్ధులు, దివ్యాంగులతో ప్రత్యేక గ్రూపులు -బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చేలా నిర్ణయం -నెలాఖరులోపు బ్యాంకు ఖాతాలు తెరిపించడమే లక్ష్యం

**వరంగల్, ఆగస్టు 14:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భద్రత, సామాజిక గుర్తింపునిచ్చిన మహిళా సంఘాలు మరింత విస్తృతమవుతున్నాయి. 60 ఏళ్లు దాటిన కారణంగా గతంలో సంఘాల నుంచి తొలగించిన మహిళలకు తిరిగి సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా జిల్లాలో అధికారులు కార్యాచరణ చేపడుతున్నారు. దీంతో మళ్లీ సంఘంలో చేరి తమ అనుభవాన్ని, నైపుణ్యాన్ని తోటి సభ్యులతో పంచుకునే అవకాశం వృద్ధ మహిళలకు లభించనుంది. కిశోర బాలికలు, దివ్యాంగులు, వృద్ధులకు సహకార సంఘాల్లో సభ్యత్వం ఇచ్చేందుకు ప్రభుత్వ అనుమతి లభించింది. ఇందిరా మహిళా శక్తి మిషన్‌లో భాగంగా ఇందుకు అవసరమైన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. జిల్లాలో 15 నుంచి 18 ఏళ్లలోపు సుమారు 2 వేల మంది బాలికలు ఉన్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ బాలికలతో కిశోర బాలికల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి డబ్బులు పొదుపు చేయడంతో పాటు బ్యాంకింగ్ లావాదేవీలపై అవగాహన కల్పిస్తారు. అలాగే హ్యూమన్ ట్రాఫికింగ్, మహిళలపై వేధింపులు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలతో పాటు విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ సంఘాల్లో బాలికలను చేర్పించడం కోసం సెర్ప్ అధికారులు, సిబ్బంది, పాఠశాలలు, కళాశాలల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు.

### నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

# కీలక పాత్ర పోషిస్తాయి

**- ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలోనీ వ్యాపార సముదాయాలు మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వివిధ వ్యాపార సంస్థలు, జెన్కో సహకారంతో ఏర్పాటు చేసిన 160 సీసీ కెమెరాలను...

మిగతా 2లో...



## భారీ వర్షాల నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మిగతా 7లో...

## షైన్ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,ఆగస్టు 14:**భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని హైస్కూల్లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కనుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలో, విద్యార్థినిలు గోపిక వేషధారణలో ముస్తాబై ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాలకరస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ భగవంతుడైన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది అని తెలిపారు.



చిన్నతనంలో శ్రీకృష్ణుడు చేసిన అల్లరి పనులను మరియు ఆయన జీవిత విశేషాలను చక్కగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి ఇన్చార్జి రాజేష్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న విలువైన బ్యాగు.. గంటల వ్యవధిలో



**మరిపెడ,ఆగస్టు14(ప్రజాజ్యోతి):**
మహిళ పోగొట్టుకున్న విలువైనబ్యాగును గంటల వ్యవధిలో చేధించి తిరిగి ఆమెకు మరిపెడ పోలీసులు అందించారు.గురువారం మధ్యాహ్నం సమయంలో తాటికొండ మంజుల అనే మహిళ మరిపెడ మండలం బునహాన్ పురం గ్రామం నుండి మరిపెడ బస్ స్టేషన్ కు చేరుకుంది.తనతో పాటు తెచ్చిన బ్యాగును కనబడక పోవడంతో,నా బ్యాగ్ పోయిందని గుర్తించి బస్ స్టేషన్ లో చుట్టుప్రక్కల వెతుకగా కనపడకపోవడంతో మరిపెడ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఆబ్యాగులో10,000నగదు,20,000 గల సెల్ ఫోన్, విలువైన డాక్యుమెంట్స్,క్రెడిట్ కార్డ్,డెబిట్ కార్డ్స్ ఉన్నాయని తెలిపారు. తక్షణమే స్పందించి.. పోలీస్ సిబ్బంది గంట వ్యవధిలోనే బ్యాగును గుర్తించి సదరు మహిళలకు ఆ బ్యాగు అప్పగించడం జరిగిందని మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు.

## దేవస్థాన ఆవరణలో షాపుల నిర్వహణకు టెండర్లు,



**కాళేశ్వరం, ఆగస్టు 14,ప్రజాజ్యోతి:**
కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వివిధ షాపుల నిర్వహణ లైసెన్స్ హక్కుల పొందుటకు ఇ- టెండర్ మరియు సీల్డ్ టెండర్ తో పాటు బహిరంగ వేలము దేవస్థాన కార్యాలయంలో కార్య నిర్వహణాధికారి మహేష్ ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. రెండవ సారీ ఆరు టెండర్ల లో భక్తుల పాదరక్షలు బ్యాగులు లగేజీ భద్రపరచు హక్కునకు రెండు లక్షల రూపాయలు, స్వామి వార్ల ఫోటోలు, చరిత్ర పుస్తకములు అమ్ముకొనుటకు మూడు లక్షల రెండు వేల రూపాయలు అదనంగా పాటద్వారా వచ్చినవట్లు ఈవో తెలిపారు. మిగతా నాలుగు టెండర్లు సరియైన పాట దారులు రానందున వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.గురువారం నిర్వహించిన టెండర్ల ద్వారా దేవస్థానమునకు ఐదు లక్షల రెండు వేల రూపాయల ఆదాయము సమాకూర్చినట్లుఈవో మహేష్ తెలిపారు, ఈ టెండర్లు కు పర్యవేక్షణ అధికారి బిల్లా శ్రీనివాస్, టెండర్ దారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ టిపిసిసి

### కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి అక్టోబర్ 14 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకుగురువారం రాయపర్తిపట్టణానికి చెందిన పోగులకొండ కుమారస్వామి గత కొద్దిరోజుల క్రితం మరణించగా వారి చిత్రపటానికి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యాన్ని కల్పించినఅనంతరం పోగులకొండ ఈశ్వరమ్మ గత కొద్దిరోజుల క్రితం మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోనుగోని బిక్షపతి తల్లి ఆండాళ్మమ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినమాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రెడ్డిగ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల యువజన కాంగ్రెస్



అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, కోతి వీరన్న, మల్యాల నరసింహమూర్తి, రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్, కసర బోయిన శ్రీనివాస్, పోగులకొండ రాజు, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థఆసుపత్రి మెడికల్ షాప్ పై చర్యలు తీసుకోవాలి

**తొర్రూరు, ఆగస్ట్ 14 ( ప్రజా జ్యోతి ):**
అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డి ఎస్ వెంకన్న నాయక్ కోరారు.ఈ మేరకు పట్టణంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డిఎస్ వెంకన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాలి నొప్పితో బాధపడుతున్న తల్లి ధరంసోతు లక్ష్మిని మహబూబాబాద్ లోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చూపించానని తెలిపారు.వైద్యుడు మూడు రకాల టెస్టులు చేసి మందులు రాశాడని, ఆ మేరకు ఆసుపత్రిలోనే సిద్ధార్థ మెడికల్ షాపులో రూ. 1000 విలువ చేసే మందులు కొన్నామన్నారు. సదరు మందులపై ఇలాంటి బ్యాచ్ నెంబర్, తయారుచేసిన తేదీ ఇలాంటి వివరాలు లేకుండా ఉన్న మందులు తమకు అంటగట్టారని తెలిపారు. ఎమ్మార్పీ ధరలతో సంబంధం లేకుండా మందులు ఇచ్చారని, తగ్గించాలని కోరినప్పటికీ వినలేదన్నారు.అధిక ధరలకు మందులు ఇచ్చారని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా మరో మారు ఎలాంటి ఘటనలు



పునరావృతం కాకుండా సదరు మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఈ సందర్భంగా వింజమూరి సుధాకర్ మాట్లాడుతూజిల్లాలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు, మెడికల్ దుకాణాల యాజమాన్యాలు కలిసి సిండికేట్గా మారి ప్రజలఆరోగ్యంతోచెలగాటమాడితేచర్యలుతీసుకుంటామన్నారు.ఎం ఆర్ పి ధరలకంటే మించి ఔషధాలు విక్రయిస్తే వారి నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ దారులకు నాణ్యమైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు.

## బయ్యారం బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

### -పార్టీలోకి ఆహ్వానించిన హరిప్రియ






**బయ్యారం,ఆగస్టు 14. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గు తండా గ్రామపంచాయతీలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకీ మండల అధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో కొమ్మరాజుల నాగరాజు తన అనుచరులు, ఇతర పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో 65 కుటుంబాలతో చేరారు.పార్టీలో చేరిన వారికి ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో బకాయిలు ఉన్న ప్రతి రైతుకు ?2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చి 18 నెలలైనా దానినిపూర్తిగా అమలుచేయడంలో విఫలమయ్యారన్నారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం రెండు పంట సీజన్లలో రైతులకు ఎకరానికి ?7,500 పెట్టుబడి ఇస్తామని హామీ ఇచ్చారు,కానీ రైతులకు ఎకరానికి ?6,000 తగ్గించిన కానీ మొత్తాన్ని అందరి రైతులకు ఇవ్వడంలో విఫలమయ్యారు.వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 సహాయం యొక్క భవితవ్యం ఏమిటో తెలియదు,మహిళలకు నెలకు ?2,500 సహాయం,పేద కుటుంబాలలోని ఆడపిల్లల పెళ్ళికి ఒక్కొక్కరికి 10 గ్రాముల బంగారం,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ కింద వారి వివాహానికి ?1 లక్ష ఆర్థిక సహాయం,సామాజిక భద్రతా పెన్షన్ను నెలకు ?2,000 నుండి ?4,000 కు పెంచడం వంటివి వదిలేశారు.వరికి బోనస్ కూడా చాలా మంది రైతులకు ఇవ్వలేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు కుల సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలను మోసం చేశారని హరిప్రియ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,ఏనుగులు ఐలయ్య,బానోత్ శ్రీను,బానోతు లక్ష్మణ్ నాయక్,నీలారపు సంపత్,గుగులోత్ రామకోటి,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను, ఇస్లావత్ వీరన్న,అజ్మీరా సునీల్,కొండల్,శోభన్, బండమీది సంపత్,రేఖయాకన్న,కీర్తిఉదయ్,సందీప్,లెనిన్,వీరబాబు,ఎల్లయ్య ,అర్జున్,మహేష్,సందీప్,అనిల్ రాజేష్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుంది

**-సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్.**

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,ఆగస్టు 14:**
సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో 2015-2018 అకాడమీ ఇయర్ లో ఎమ్మెస్ డబ్ల్యూ లెక్చరర్ గా పనిచేసిన గోనెల రాజ్ కుమార్ తండ్రి కేశవులు ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ గురువారం పరకాలలో నివసిస్తున్న రాజ్ కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంఘమిత్ర ట్రస్ట్ తరఫున రూ. 5000 ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు, లెక్చరర్స్ కు అత్యవసర సమయాలలో ఆర్థిక సహాయం అందించడానికి సంఘమిత్ర ట్రస్ట్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



లెక్చరర్స్ మొగిలి, రాజు, రాజశేఖర్, ప్రవీణ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ కు గురైన పాఠశాల విద్యార్థులు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు విద్యుత్తు షాక్ కు గురయ్యారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాల భవనం పై ఉన్న జెండా తీసుకురావడానికి వెళ్లిన నలుగురు నవనీత్, శ్రీరామ్, రామ్ చరణ్ తోపాటు పాఠశాల స్కావెంజర్ నవీన్ లు భవనంపైకి ఎక్కారు. కాగా పాఠశాల భవనం పై వున్న జెండాను తీసుకువచ్చే క్రమంలో భవనం పై ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో ఒకేసారి విద్యార్థులతో పాటు స్కావెంజర్ విద్యుత్ షాక్ కు గురై కుప్పకూలారు. వెంటనే అది గమనించిన ఉపాధ్యాయులు వారిని హుటాహుటిన స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ





పాఠశాలల్లో విద్యార్థులతో పనులు చేయించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

**బయ్యారం,,ఆగస్టు 14. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని మండల కేంద్రంలోని రామాలయం సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడం, చైతన్య పరచడం కోసం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటిపై జెండా ఎగరవేయాలని,ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయేలా హర్ ఘర్ తిరంగ్ ఉండాలన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాలతోని భారతదేశాన్ని కాపాడడంలో ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్,



ఊకె రామ్మూర్తి,వన్నం రామారావు,దాసరి క్రాంతి,బీజ్జా కనకయ్య, అడుపు జైప్రసాద్ కురియాల చంద్రయ్య,నద్దునూరి మంగమ్మ,రామ్ నివాస్, దేరంగుల రాంబాబు, చాట్ల లక్ష్మీపతి, బానోత్ శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్, లూనావత్ శ్రీనివాస్, రేఖ ఉప్పలయ్య,దారావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చేసిన ఓటు చోరీ రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే

**ఎమ్మెల్యే జీఎస్సార్**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఆగస్టు 14 :**
గురువారం రోజున లోకసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు



ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు. మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**బయ్యారం, 14. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల వార్త రిపోర్టర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి మతృమూర్తి లక్ష్మమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సుమన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి అమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,ఏనుగులు ఐలయ్య,బానోత్ శ్రీను, బానోతు లక్ష్మణ్ నాయక్,నీలారపు సంపత్ యాదవ్,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను,ఇస్లావత్ వీరన్న,అజ్మీరా సునీల్,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్,చందు సందీప్,క్యాస సందీప్,కసనపోయినసతీష్,వీరబాబు,ఎల్లయ్య,లెనిన్,అర్జున్,మహేష్,అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-తహశీల్దార్ నాగరాజు**



**బయ్యారం,,ఆగస్టు 14. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున భారీ వర్షానికి ప్రమాదకరంగా ప్రవహించే, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని,రైతులు ,రైతు కూలీలు పొలాల వద్దకి వెళ్లకుండా చూడాలని,రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు ఏర్పాటు చేయాలని,ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి ప్రాణ నష్టం పశు సంపద నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని చక చక్యంగా వ్యవహరించాలని మండల తహశీల్దారు నాగరాజు గురువారం తెలిపారు. బయ్యారం పెద్ద చెరువు మత్తడి ప్రదేశాన్ని పరిశీలించారు. నామాలపాడు వద్ద లోలెవెల్ బ్రిడ్జిని పరిశీలించారు. ప్రజలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇరిగేషన్ ఏఈ అఖిల,గిర్దావర్ సందీప్ పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాజ్యోతి -మొగుళ్ళపల్లి (ఆగష్టు 14):**
మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ లో గంటల ప్రాతిపదికన పిజిటి కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టు లు బోధించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకొని అభ్యర్థులు పిజిటి పోస్టులకు పిజి, బి ఈ డి ఉండాలని ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో ఈ నెల 20 న పాఠశాలలో జరిగే డెమో క్లాస్, ఇంటర్వ్యూకు సకాలంలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

# వినాయక చవితి తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు..కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**-గీసుగొండలో బీఆరెస్ పార్టీ శ్రేణులతో సమావేశం**

**-ఎరువులు అందివ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి రైతులు సిద్ధంగా ఉండాలి**

**-మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**





**వరంగల్,ఆగస్టు14(ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు.గురువారం రోజున గీసుగొండ మండలం కొనాయిమాకుల గ్రామంలో మాజీ జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు నివాసంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఎరువుల కొరత పై,రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడగగా..సరైన సమయంలో పంటలకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్ళివ్వక..కావాల్సిన ఎరువులు అందివ్వక పోవడం వల్ల సొసైటీలలో కూర్చోలేక పోతున్నామని సొసైటీ చైర్మన్లు హరీష్ రావుకి తెలియచేశారు.అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ అంటేనే కరువని..రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు.రైతులకు అప్పుడు ఇప్పుడు అండగా బిఆర్ఎస్ ఉంటుందని తెలిపారు.వచ్చే వినాయక చవితి తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలా ఉందని కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తిప్పికొట్టాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, సతీష్ రెడ్డి,నియోజకవర్గంలోనివివిధమండలాలనాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**- దొంగ ఓట్లతో నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం సిగ్గుచేటు**

**-సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 14:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ నాయకులతో కలిసి గోడపత్రికలను భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను ఈ నెల ఆగస్టు 19నుండి 22వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా,కార్యదర్శి కే నారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన నిరంతరం పేదల పక్షాన పోరాటం చేసేది కేవలం కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నకిలీ ఓట్లతో అధికారంలోకి రావడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. నరేంద్ర మోడీ ఎన్నికల కమిషన్, ఈడి తన గుప్పెట్లో ఉంచుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. దేశ ప్రజలకు ఎన్నికల వ్యవస్థ పైన నమ్మకం పోయిందని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలో భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని ఆందోళన పోరాటాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కొత్త పింఛన్లను మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. మేడ్చల్ జిల్లాలో జరిగే సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి జాఫర్ నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్ ఎండి యాకుబ్ పాషా గోనెలా తిరుపతి ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గోలి లావణ్య, డిహెచ్ పీఎస్ నాయకురాలు పొన్నగంటి లావణ్య రమేష్ చారి శ్రావణ్ దేవేందర్ రవీందర్ స్వామి ఏకు రాములు పాండవుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు14 (ప్రజాజ్యోతి) :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అందించే శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డును జనగామ వీవర్స్ కాలనీకి చెందిన న్యాలపల్లి విజయప్రకాష్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ను కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ ప్రకాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు చౌడేశ్వరి, వీవర్స్ కాలనీకి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, రచ్చ కృష్ణమూర్తి, వంగ యుగంధర్, బొంతపల్లి చిన్న, కాముని సమ్మయ్య పాల్గొన్నారు.

# యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ కు

**- సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆర్థిక సాయం**



**మరిపెడ,ఆగస్టు14(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లాలోని ఉల్లిపల్లె భుక్యా తండా గిరిజన కుటుంబానికి చెందిన యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్,తన 16 వ యేట నుండే పర్వతారోహణలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, జాతీయ స్థాయిలో అనేక రికార్డులు సృష్టిస్తున్నాడు.కుటుంబ ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, అతని కల హిమాలయ శిఖరాన్ని అధిరోహించడం.పేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతుడైన పర్వతారోహకుడు యశ్వంత్ నాయక్ ప్రతిభను గుర్తించి,ఆర్థిక పరిస్థితులు ఎంత ప్రతికూలంగా ఉన్నా,ప్రతిభ,పట్టుదల కలిగిన యువతకు అండగా ఉండాలన్న ఉద్దేశం తో సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ రమేష్ సంపంగి పర్వతారోహణ కోసం కావలసిన పరికరాలు,శిక్షణ మరియు ప్రయాణ ఖర్చుల కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని జూబిలీ హిల్స్ సిఐ వెంకటేశ్వర రెడ్డి సమక్షంలో యశ్వంత్ నాయక్ కు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ సురేష్ సంపంగి అందించడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ సురేష్ సంపంగి మాట్లాడుతూ ప్రతిభ,కృషి ఉన్న యువతను వెన్ను తట్టి ప్రోత్సహించడం లో సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎల్లప్పుడూ ముందుంటుంది.యశ్వంత్ నాయక్ వంటి ప్రతిభ గల క్రీడాకారులు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు.అంతర్జాతీయ స్థాయి పర్వతారోహణ పోటీలలో పాల్గొని రాష్ట్రానికి,దేశానికి పేరు తెచ్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్న యశ్వంత్ నాయక్,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంపంగి గ్రూప్ అఫ్ కంపెనీస్ అందించిన ఈ ఆర్థిక సాయం పట్ల యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ నాయక్ తన కృతజ్ఞతలు తెలియజేస్తూ,"సంపంగి గ్రూప్ అందించిన ఈ సహాయం నాకు కొత్త ఉత్సాహం ఇచ్చింది.నా కలను నెరవేర్చడానికి ప్రాణపదం గా కృషి చేస్తాను,ఈ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు మరింత కష్టపడి దేశానికి గౌరవం తెచ్చే ప్రయత్నం చేస్తాను అని భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమం లో సంపంగి గ్రూప్ అఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ సురేష్ సంపంగి తో బాటు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శ్రీనివాస్, డైరెక్టర్స్ సంతోష్ మరియు మనోజ్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళపల్లి (ఆగష్టు 14):** మండలంలోని రంగాపురం, ముల్కలపల్లి, ఇప్పలపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఇప్పలపల్లిలో డాక్టర్ సరళ ,రంగాపూర్ లో డాక్టర్ వాణి క్యాంపులు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,కాచి చల్లార్చిన నీరు తాగాలని ,వేడివేడి ఆహార పదార్థాలు తినాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని, దోమలు కుట్టడం ద్వారా మలేరియా ,చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జ్వరాలు వస్తే వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ములకలపల్లి లో 71, రంగాపూర్ లో 66, ఇప్పలపల్లిలో 56, మందికి వైద్య పరీక్షలు చేసి 5 గురి రక్తనాళాలు తీసి ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ,ఏఎన్ఎమ్స్ శ్రీలత ,భారతి, సువర్ణ ,సబిదా ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్ర వేత్తలు





**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 14):** మండలంలోని వరి, పత్తి, మొక్కజొన్న పంటలను వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న, ప్రశాంత్, రమ్య, స్థానిక మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని చేనులో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటకు తీసివేయాలన్నారు.పత్తి పంట అధిక వర్షాలకు గురైనప్పుడు ప్రతి ఒక్క పెరుగుదలకై 19:19:19 పాలిఫీడ్, 13:0:45 మల్టీకే పోషకాలను లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలుపుకొని పిచికారి చేయాలని వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియాతో పాటు 20 కిలోల మెరువట పొటాష్ ఎరువులను భూమిలో మొక్కకి 4 అంగుళాల దూరంలో మొదల దగ్గర వేసుకోవాలన్నారు.పత్తి చేనులో గుంపులు గుంపులుగా మొక్కలు ఎండిపోవడం లేదా వదలిపోవడం జరిగితే మొక్కల మొదల చుట్టూ వేరు బాగా తడిచేటట్లు లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును పోసుకోవాలని చేనులో అధిక తేమ ఉన్నప్పుడు ఎకరాకు10 కిలోల ఏరియాతో పాటుగా 400 నుండి 5 గ్రాముల కార్బన్డజిం ం మాన్కోజేబ్ కలుపుకొని మొక్క మొదల దగ్గర వేసుకుంటే పార విల్ట్ ను తగ్గించవచ్చన్నారు. ప్రస్తుతం వాతావరణంలో గాలి అధిక తేమతో ఉన్నందున పత్తిలో ఆల్టర్నేరియా ఆకుమచ్చ, అసికోకైట బ్లైట్ వచ్చే అవకాశం ఉన్నందున, మల్టీకే లాంటి పోషకాలతో పాటుగా క్యాప్తన్ం హెక్సకోనజోల్ 1.5 గ్రాములు, ప్రోపికొనుజోల్ 1 మిల్లీలీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేస్తే పత్తి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.పత్తి పంటలో నీరు నిలబడి మొక్కలు వదలి పోయిన చోట కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు, ప్లాంటమైసిన్ 1 గ్రామ్ 10 లీటరు నీటిలో కలిపి మొక్కల మొదలు దగ్గర పోయాలని అదేవిదంగా రసం పీల్చే పురుగు ఉదృతి ఉన్నచోట ఇమిడాక్లోప్రైడ్ 2.5 మిల్లీ లీటర్లు 10 లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. గులాబీ రంగు పురుగు ఉదృతి గమనించటం కోసం లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలన్నారు.మొక్కజొన్నలో ముప్పు పురుగు ఉన్నచోట ఇమమెక్టిన్ బెంజోట్ 4 మిల్లీ లీటర్లు 10 లీటరు నీటిలో కలిపి పెసర పంటలో క్లోరాంత్రిని ప్రోల్ 60 గ్రాముల ఒక ఎకరానికి స్ప్రే చేయాలన్నారు. వరి పంటలో నీరు తీసివేసి 35 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ వారం రోజుల్లో రెండు దఫాలుగా వేసుకొని ఫ్లోరఫిరాక్సిఫిన్ బెంజ్యిల్ంసైహలొఫోప్ బ్యూటీల్ 500 మిల్లీ లీటరు ఒక ఎకరానికి స్ప్రే చేయాలన్నారు.వరి పంటలో వరి నారు ముదిరినట్లయితే తప్పకుండా కొనలు తుంచి నాటు వేసుకోవడం ద్వారా కాండం తొలచుపురుగు గుడ్లను నిర్మూలించుకోవచ్చన్నారు.నాటు వేసిన 20 - 25 రోజుల తర్వాత ఎకరానికి 8 నుండి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకుంటే కాండం తొలుచు పురుగును నిర్మూలించవచ్చన్నారు.రైతు సోదరులు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీకాంత్, అభినయ్, రైతులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి

**-ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలోనీ వ్యాపార సముదాయాలు మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వివిధ వ్యాపార సంస్థలు, జెన్కో సహకారంతో ఏర్పాటు చేసిన 160 సీసీ కెమెరాలను ఎస్పీ కిరణ్ ఖరే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జెన్కో, జిల్లా కేంద్రంలోని వివిధ వ్యాపార వాణిద్య, మరియు దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. నేరాలను తక్షణమే పరిష్కారించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. భూపాలపల్లి జిల్లాలో గతంలో ఉన్న సీసీ టీవీ కెమెరాస్ కన్నా అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన కెమెరాస్ ఇన్స్టాలేషన్ చేశామని, రేగొండ నుంచి కాలేశ్వరం వరకు నిఘా నేత్రం ద్వారా నిఘా ఉంటుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలనీ ఎస్పీ కోరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నేరాల అదుపు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పట్టణంలోనే కాదు గ్రామాల్లో సైతం నేరాల కట్టడికి సీసీ కెమేరాలు వినియోగించాలన్నారు. జిల్లా కేంద్రంలో దొంగతనాలు జరుగుతున్నాయని, నేరాలను అరికట్టడానికి సిసి కెమెరాలు చాలా ముఖ్యమని, ప్రతి చోట సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు అరికట్టడం తొందరగా జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, సింగరేణి జిఎం రాజేశ్వరావు, పట్టణ ఛాంబర్ అఫ్ కామర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంచంద్రరావు, డాక్టర్.కిరణ్, డి.ఎస్.పి సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.




## సన్ వ్యాలీ హై స్కూల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 14:**భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సన్ వాల్లి హై స్కూల్ ప్రాంగణంలో , ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం %-% సంస్కృతి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించే హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో భాగం. ఈ కార్యక్రమం 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంలో ప్రారంభమైంది. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రతి భారతీయుడు తన ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగరేసి, దేశభక్తి భావనను ప్రదర్శించడం, అలాగే జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని పెంపొందించడం. ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ డా. వేముల శంకర్ మాట్లాడుతూ %-% "గత 4 సంవత్సరాలుగా సన్ వ్యాలీ స్కూల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ఇప్పటి వరకు 1,500 మందికి పైగా జాతీయ పతాకాలు అందజేశాము. ఈ సంవత్సరం ప్రత్యేకంగా మా విద్యార్థులకు జాతీయ జెండాలు అందించి, దేశభక్తి స్ఫూర్తిని నింపాము" అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో దేశం పట్ల ప్రేమ, గౌరవం మరింత పెరుగుతుంది. చిన్నప్పటి నుండే దేశభక్తిని మనసులో నాటితే, వారు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి జాతీయ పతాకాన్ని ఊపుతూ "వందే మాతరం", "జై హింద్" నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్కతుర్తి మోడల్ స్కూల్ లో డ్రగ్స్ పై మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే అవగాహన సదస్సు.

**డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలి**







**ఎల్కతుర్తి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే సైకాలజీ గురించి అవగాహన కార్యక్రమం లో డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ప్రహరీ క్లబ్ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే సమస్యల గురించి విద్యార్థులకు తెలియజేయడమే ఈ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో డ్రగ్ తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్యం మానసిక అశాంతి, విద్యాభివృద్ధి కుంటుపడడం జీవన విధానంలో మార్పులు తదితర అంశాల గురించి ప్రభుత్వంచే నియమించబడిన ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పాహసిత్ వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ సూపర్వైజర్ టి రాంచందర్ పాఠశాల ప్రధాన అధ్యాపకులు డి శ్రీకాంత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిలువేరు సాయి గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఆగస్టు 14 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గురువారంమొరిపిరాల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ మండల పార్టీ యువజన నాయకులు చిలువేరు సాయి గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపినరాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు అనంతరం మండల పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ నాయకులు, పూసా మధు, ఉబ్బని సింహాద్రి, ఎల్ల స్వామి, రాజు,యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ





**నర్సంపేట/ప్రజాజ్యోతిః**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు మరియు జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ సూచన మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో తిరంగ యాత్ర అమరవీరుల స్థూపం నుండి పాఖాల్ సెంటర్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఎడతెరిపి లేని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జాతీయ త్రివర్ణ పతకా జెండాలతో యువ మోర్చా నాయకులతో కలిసి తిరంగా యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు,ప్రతి పౌరుడు భారత జాతి సమైక్యతను కాపాడుతూ భావి తరాలలో దేశ భక్తి స్ఫూర్తిని నింపాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురియ్యాలని, భారత జాతి సమైక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు,నర్సంపేట నియోజకవర్గ మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువ మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర



**పరకాల, ఆగస్టు 14, (ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోధీ పిలుపు మేరకు బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని జాతీయ జెండాలు పంపిణీ చేశారు. పరకాల బస్టాండ్ సర్కిల్ నుండి తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. కాళీ ప్రసాద్ రావు, సిరంగి సంతోష్ కుమార్ లుమాట్లాడుతూ ప్రజలందరూ జాతీయ వాదులుగా దేశ భక్తులుగా తయారు కావాలని అలాగే ఇంటింటికి జాతీయ జెండా కలిగి యుండటం భారతీయులుగా మన కర్తవ్యం అని తెలియజేయడం జరిగింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల మాజీ కౌన్సిలర్లు జయంతి లాల్, బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు ఎర్రం రామన్న, దగ్గు విజేందర్ రావు, కుక్కల విజయ్ కుమార్, మిడిదొడ్డి నరేష్, వేముల సదారాణి, వెనిశెట్టి శారద, ఆకుల రాంబాబు, పైండ్ల రంజిత్, ఆర్ పి సంగీత తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట ఆగస్టు 14 ప్రజా జ్యోతి:**
మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బల్ల సంతోష్ ఇటీవల మరణించాడు, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనెపెల్లి రఘుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మృతుడి ఇంటి వద్దకు వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 32500 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఎల్లవేళలా మృతుడి కుటుంబ నికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూరాకుల రాజు మాదారపు అభిలాష్,మోరె రాజయ్య,శీను, సంతోష్, రగోతం రెడ్డి, వెంకటరెడ్డి, సురేష్, సమ్మయ్య, ఆది రెడ్డి,శ్రావణ్, చిరంజీవి,అశోక్, సుధాకర్ రెడ్డి,కుమారస్వామి, శ్రీకాంత్,బుక్య శ్రీను,పిట్టల సాయన్న,తాళ్ల కుమార్, బుచ్చిరెడ్డి,కుమార్,కొమురయ్య, చంద్రయ్య సుమన్, కుమారస్వామి శ్రీధర్ పాల్గొన్నారు

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - గ్రామాల్లో ఇంటింటే సర్వే నిర్వహించి వైద్య సిబ్బంది



**వెంకటాపురం ఆగస్టు 14 ప్రజా జ్యోతి:**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర పి.హెచ్.సి సిబ్బంది గురువారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో భాగంగా మండలంలోని చొక్కల,వెంగళరావుపేట,మల్లాపురం తదితర గ్రామాల్లో ఇంటింటి మలేరియా సర్వే నిర్వహించడం జరిగింది. కూలర్లు,గోళాలు,డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని గుర్తించి పారబోయడం జరిగింది. గ్రామాల్లో జ్వర పీడితులను గుర్తించి నిర్ధారణ కొరకు ఆర్డిటి పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్ పాల్గొనడం జరిగింది.

# బతుకమ్మ కుంట పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :**
జనగామ పట్టణం లోని మునిసిపాలిటీ పరిధిలో రూ. 1.50 కోట్లతో చేపట్టిన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను గురువారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి వాకింగ్ ట్రాక్, లైట్స్, చిల్డ్రన్ పార్క్ లను పరిశీలించారు. ముందుగా చెత్త చెదారం తొలగించాలని, ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పనులు వేగవంతంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అందమైన పూల మొక్కలు నాటించాలని, చూపరులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని ధర్మకంచ మినిస్టేడియం లో ఘనంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఉదయం 9.30 గంటల నుండి 9.35 గంటల వరకు జాతీయ పతాకం ఆవిష్కరణ, 9.35 గంటల నుండి 9.40 గంటల వరకు పోలీస్ శాఖ గౌరవ వందనం, 9.40గంటల నుండి 9.50 గంటల వరకు మార్చ్ ఫాస్ట్ , 9.50 గంటల నుండి 10 గంటల వరకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రసంగం ద్వారా ప్రజలకు తెలియజేస్తారన్నారు. 10 గంటల నుండి 10.50 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ,10.50 గంటల నుండి 11.20 గంటల వరకు ఉత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీస్ శాఖ ఉద్యోగులకు, ప్రశంస పత్రాలు పంపిణీ,11.20 గంటల నుండి 11.30గంటల వరకు స్టాల్స్ పరిశీలన వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధులు, జిల్లా అధికారులు, పాత్రికేయులు, జిల్లా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు కలెక్టరేట్ లో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

## నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సీఎం.

**ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్.**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 14, (ప్రజా జ్యోతి):** విద్యార్థి నిరుద్యోగులకు రాష్ట్రములో సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర గురువారం రోజున ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తమని ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండరు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం చాలా బాధాకరమని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని పోరాడుతున్న నిరుద్యోగుల పైన సీఎం కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని అన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ న్యాయంగా పోరాటం చేస్తే కేసులు పెట్టడం చాలా సిగ్గుచేటని, తెలంగాణ సీఎం విద్యార్థి నిరుద్యోగులకు అన్యాయం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఏబిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్, విజయ్, పీటర్, శంకర్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 14, (ప్రజా జ్యోతి):**వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, కె నారాయణ, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత మానవ హక్కుల ఉపాధ్యక్షుడిగా చాడ రవీందర్ రెడ్డి



**భీమదేవరపల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** దక్షిణ భారతదేశం మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షులుగా చాడ రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన చాడ రవీందర్ రెడ్డిని హెచ్ఆర్సీ సంస్థ దక్షిణ భారతదేశ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూభారతదేశ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా నమోదు చేయబడిందని అన్నారు. మానవ హక్కుల సంఘం మానవ హక్కులను రక్షించడానికి, హక్కులను ప్రోత్సహించడానికి నేరాలు ,అవినీతికి వ్యతిరేకంగా పనిచేస్తుందని మానవ హక్కుల సంఘాలు వ్యక్తుల హక్కులను పరిరక్షించడానికి , సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యతను పెంపొందించడానికి కృషి చేస్తానని అన్నారు. సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడిగా రవీందర్ రెడ్డిని నియమించడం జరిగినది. ఈ పదవిలో రెండు సంవత్సరాల కాల పరిమితి కొనసాగుతారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన, జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్,జాతీయ ఉపాధ్యక్షుడు భేతి తిరుమల్ రావు, రంగు శ్యాంసుందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నిక పట్ల మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహంకాళి అమ్మవారి గుడి పునర్నిర్మాణం వేగవంతం

**హసన్ పర్తి, ఆగస్టు 14(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి బస్టాండ్ సమీపంలోని మార్కండేయ గుడి వద్ద జీర్ణావస్థలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు గత నాలుగు నెలలుగా జరుగుతున్నాయి. ఉజ్జయిని మహంకాళి దేవాలయానికి దాతృత్వాన్ని ప్రదర్శిస్తూ అమ్మవారికి నీడ కల్పించే స్లాబ్ ఏర్పాటు బాధ్యతను స్వయంగా ముందుకు వచ్చి చేపట్టిన ఏఈ రాజా ప్రభాకర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఇంజినీర్‌గా దాతృత్వంతో పాటు సాంకేతిక సహకారం అందించిన ఆయన, స్లాబ్ వేయడం సందర్భంగా ఈరోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాజా ప్రభాకర్ కుటుంబానికి మహంకాళి అమ్మవారి ఆశీస్సులు



ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థనలు చేశారు.

## గిరిజనుల సాంప్రదాయానికి ప్రతీక తీజ్ పండుగ

**-తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి: ఆగస్టు 14, (ప్రజా జ్యోతి):** తీజ్ ఉత్సవాలు గిరిజన, బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండలం చింతల్ తండా గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా యువతులు, మహిళలు 9రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో పెంచిన గోధుమ మొలకల బుట్టను తల పై ఎత్తుకోగా బంజారా యువతులు, మహిళలు నృత్యం చేసి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందంగా తీజ్ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తు జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నడం చాలా ఆనందంగా ఉన్నదని తెలిపారు. పూర్వకాలం నుండివస్తున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**శ్రీ కృష్ణ జన్మాష్టమి పనులు ప్రారంభం**

**ఎల్కతుర్తి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎల్కతుర్తి మండలం లోని వల్లభాపూర్ గ్రామం లో శివాలయం వద్ద ఆగస్టు 16 నుండి వేడుకలు జరుగును 17 వ తేదీ జరుగు ఊరేగింపు కోసం ఎల్కతుర్తి కమిటీ సభ్యులు అందరూ శ్రీ పశు పతినాథ్ స్వామి దేవస్థానం లో వివిధ పనులలో దేవుని సేవ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం కమిటీ సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకటేష్, రాకేష్, కీర్తన్, సాకేత్, రేవతి కల్పన రాణి ప్రవంతి తనుషా దివిజ క్షేత్రజ్ఞ మోక్షజ్ఞ ఋషి, భవిజ్ఞ



సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ సర్కిల్ ను కలెక్టర్, ఎస్.పీ తో కలిసి ప్రారంభించిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 14:**
గణపురం మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన పోలీస్ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ ,ఎస్పీ కిరణ్ కరే తో కలిసి ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందనీ,నూతన సర్కిల్ ఏర్పాటుతో చట్ట పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుంది అన్నారు.ఈ సర్కిల్ పరిధిలో గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల పోలీస్ స్టేషన్లు ఉండనున్నాయని తెలిపారు.ఈ నూతన సర్కిల్ కి చెన్నమనేని కరుణాకర్ రావు ని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ప్రభుత్వం నియమించింది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ కి ఎమ్మెల్యే జీఎస్సార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 14:**
గణపురం మండల కేంద్రానికి సీనియర్ నాయకులు బూర రాజగోపాల్ గౌడ్ కూతురు అమూల్య వెడ్స్ చరణ్ కుమార్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి వెంట గణపురం మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు జిల్లా మండల నాయకులు యువజన నాయకులు వున్నారు.

## విష ప్రయోగం తో పాడి ఆవు మృతి



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 14:**
గణపురం మండల కేంద్రానికి చెందిన బండారు ఉపేందర్ కు చెందిన ఆవు భారత్ గ్యాస్ గోదాం ప్రాంతంలో పాడి ఆవు మేతకు వెళ్లి కుప్పకలిపోయింది కొద్దిసేపటికి మరణించింది.అవుకు విషయాప్రయోగం చేసారాని దాని విలువ సుమారు 80000 రూపాయలు ఉంటుందని రైతు కన్నీరు పెట్టకున్నాడు. ఇదే ప్రాంతంలో విశాప్రయోగం తో వరుసగా పాడి గేదెలు చనిపోతున్నాయి దానితో పాడి రైతులు భయందోళన చెందుతున్నారు.

## ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్

**ఎల్కతుర్తి ఆగస్టు 14 ప్రజా జ్యోతి:**
అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి టెంపుల్ తర్వాత రెండో అతిపెద్ద దేవాలయంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట గ్రామంలోని ఆలయం పేరుగాంచింది స్వయంభుగా వెలసిన ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి వారిని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ గురువారం దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనకు సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సత్కరించి.. స్వామివారి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో టెంకురాల శ్రీధర్, తుమ్మనపల్లె రాజేందర్, హింగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీ హస్త బలం.. స్థానిక లీడర్ల వసూళ్ల దందా

- **ఇంద్రమ్మ ఇంటి లబ్ధిదారుని చితకబాదిన అధికార పార్టీ నాయకులు..**
- **కమిషన్ ఇవ్వకపోతే ఇల్లు ఎలా నిర్మిస్తావో చూస్తాం....**
- **లక్ష లబ్ధి పొందితే 10 వేలు మాకు ఇవ్వాల్సిందే..**
- **వచ్చే స్థానిక ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అంటున్న మండల ప్రజలు**
- **ప్రాణాభయముంది మమ్మల్ని కాపాడండి సారు**





**పర్వతగిరి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలలో భాగంగా పేదవాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి తీరని మచ్చ తెచ్చిన సంఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా వడ్లకొండ గ్రామానికి చెందిన కన్నె కల్పన పేరున ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవ్వడంతో ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణాపనులు చేపట్టగా మొదటి విడతలో బేస్మెంట్ బెడ్ నిర్మాణం పూర్తవగ అందుకు ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు విడుదల కావడం జరిగింది. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాల్లె రాజు, ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యురాలు భర్త మోడం రమేష్ ఇతర నాయకుడు కలిసి కన్నే కల్పన పేరుపైన ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. మొదటి విడత లో భాగంగా లక్ష రూపాయలు ఖాతాదారుని ఎకౌంటు లోకి లోకి రాగానే స్థానిక నాయకులు రంగంలోకి దిగారు. బుధవారం రోజు గ్రామంలో చెరువు పరిశీలించడానికి స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు వచ్చారు. వాటికి అయిన ఖర్చులు ఉంటాయి కమిషన్ ఇవ్వాల్సిందిగా అడగగా లబ్ధిదారుని భర్త కన్నె దేవేందర్ ఇవ్వను అని చెప్పడంతో వారు అతనితో వాగ్వాదాన్నికి దిగి మూకుమూడి దాడి చేశారని బాధితుడు తెలిపారు. మొదటి విడతలో భాగంగా పది వేల రూపాయలు ఇవ్వాలి అలానే నాలుగు విడతలుగా మిగతా నలబై వేలు ఇవ్వాలని హుకుం జారీ చేశారని బాధితులు తెలిపారు. దానికిగాను దేవేందర్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లుకు మీకు దేనికి కమిషన్ ఇవ్వాలి అని ప్రశ్నించగా రెండో విడత మళ్లీ మిగతా డబ్బులు మీ అకౌంట్లో ఎలా పడతాయో చూస్తామంటూ దౌర్జన్యానికి పాల్పడుతూ గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యురాలు భర్త స్థానిక కాంగ్రెస్ నేత ఒకరితో కలిసి దాడి చేయగా తీవ్రమైన గాయాలు అయి ఎంజీఎం లో చికిత్స పొందానని హాస్పిటల్ లో డాక్టర్లు ముక్కుకి సర్జరీ చేయాలని అన్నారని ,పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాదితుడు దేవేందర్ తెలిపారు. ఇలాంటి **బాధితుడి భార్య కల్పన** :ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా మొదట విడత లక్ష రూపాయలు నా అకౌంట్ లో జమైనాయి. పైన తెలిపిన కాంగ్రెస్ నాయకులైన రాజు రమేష్ .వారు తాగి వచ్చి మొత్తం 50 వేలు రూపాయలు ఇవ్వాలని దౌర్జన్యంగా నా భర్త పై దాడి చేసి చంపాలని చూసారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని మా కుటుంబానికి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.**కన్నె సతీష్:**ఈ సందర్భంగా కన్య సతీష్ మాట్లాడుతూ గత 40- 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్నామని నిన్న మొన్న వచ్చిన వాళ్లకు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే మాపై తిరగబడి గ్రామంలో నిర్వహించిన పోచమ్మ బోనాల పండుగ రోజు పచ్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైన మాకు, మా అనుమతి లేకుండా మీకు ఇల్లు ఎలా వస్తుందో ఎవరిస్తారు చూస్తామంటూ మమ్మల్ని పోచమ్మ గుడి దగ్గర చితకబాదిన గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలే రాజు అతని అనుచరులు ఇప్పటికైనా అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం చేయగలరని వేడుకున్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 14:**
గండ్ర సత్యనారాయణ రావు గణపురం లో వివాహానికి హాజరై భూపాలపల్లి వైపు వెళ్తుండగా జాతీయ రహదారి మోరాంచపల్లి బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి జారిపడిన మహిళా వ్యక్తిని గమనించారు.ఆయన వెంటనే తమ వాహనాన్ని ఆపి బాధితుడి వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం అక్కడికే అంబులెన్స్‌కు ఫోన్ చేసి



అతడిని తక్షణమే సమీప ప్రభుత్వఆసుపత్రికితరలించారు.డాక్టర్లను సంప్రదించి,అత్యవసర వైద్యం అందించాలని ప్రత్యేకంగా సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి ప్రాణం కంటే విలువైనది ఇంకేమీ లేదు.ఎవరైనా ఇబ్బందిలో ఉన్నప్పుడు సహాయం చేయడం మన కర్తవ్యం అన్నారు.

# రెవెన్యూ అధికారులు కనుసన్నల్లోనే ఇసుక డంపులు

**-ఇందిరమ్మ ఇండ్ల పేరుతో విచ్చలవిడిగా ఇసుక రవాణా**

**-ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**

**టేకుమట్ల అగస్టు14 ప్రజాజ్యోతి న్యూస్ :** రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ఇసుకను అక్రమార్కులు డంపులు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతా గరిమిళ్లపెల్లి,రామకిష్టాపూర్(వి) గ్రామాల్లో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఇసుక ను ఇందిరమ్మ ఇండ్లు పేరుతో గ్రామాల్లో డంపులు ఏర్పాటు చేసి,పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ఈ తతంగం అంతా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో జరుగుతుందని అన్నారు.టేకుమట్ల మండలంలోఇందిరమ్మ ఇండ్ల కోసం మండలకేంద్రంలోని చలివాగు నుండి ఇసుక తరలించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా వాటిని పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు ఇష్టా రీతినా వ్యవహారిస్తూ, అక్రమార్కులకు సహకరించే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇటీవల గరిమిళ్లపెల్లి, రామకిష్టాపూర్ (వి)గ్రామాల్లోని ఇసుక డంపులు అందుకు నిదర్శనం అని,ఈ దందా ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడుగంటిపోయి



భవిష్యత్తులో సాగు, తాగు నీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి,ఈ ప్రాంత సహజ వనరులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎంజీఎం హైస్కూల్లో ముందస్తు గోకులాష్టమి వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 14:** గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్లో హిందూ ఇతిహాసాలలో శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినం శ్రావణమాసం కృష్ణపక్షంలో వచ్చే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులను కన్నయ్య రూపంలో, గోపికల వేషధారణతో చిన్నతనంలో కృష్ణుడు అల్లరి పిడుగుగా, వెన్నదొంగగా, ఉట్టికొట్టే విధానం, చిలిపి చేష్టలతో జీవిత పరమార్ధాన్ని తెలిపిన తీరును ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లల వేషధారణ చూసి మురిసిపోతూ పాఠశాల యాజమాన్యం కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు, సమాజానికి తెలియజేసే విధంగా చేసిన చొరవకు



అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ఈ పండుగ భిన్నత్వంలో ఏకత్వం నింపే సామాజిక ఉత్సవం అని, గోపబాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మసంరక్షకుడిగా, ఎన్ని పాత్రలు పోషించిన అంతా లోక కళ్యాణం కోసమే అని తెలియజేస్తూ,మన దేశ సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు, పండుగ రీతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, విద్యతోపాటు, సర్వతోముఖాభివృద్ధి పెంపొందించడమే ప్రధాన ధ్యేయంగా పాఠశాల నడపబడుతుందని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు,విద్యాభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై**

**సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఆగస్టు -14:** విద్య, వైద్య శాఖ క్రింద పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు, కోటి 34 లక్షల రూపాయలతో సుల్తానాబాద్ లో చేపట్టిన బాలల సదనం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణం బేస్మెంట్ స్థాయికి చేరుకుందని, రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బాలల సదనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. టి.ఎస్.ఎం.డి.సి ద్వారా జిల్లాలో 23 కోట్ల 75 లక్షలతో గోదారికనే ఆసుపత్రి నందు చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాల, 51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు.అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో టీ.జి.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి.ఈ.ఈ.అశోక్‌కుమార్,టీ.ఎస్.ఎం.ఐ.డి.సి.ఈ.ఈ, ఏ.ఈ.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**తంగళ్ళపల్లి ఆగస్టు 14:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం అంకుశాపూర్ , గండి లచ్చపేట గ్రామలలో



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన నాయకులు. ఈ పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ హాజరయ్యారు, వీరి చేతుల మీదగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా అందరికీ నాణ్యమైన సన్నబియ్యం కూడా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రతి సంక్షేమాన్ని అమలు చేసి తీరుతుందని అన్నారు. ప్రభుత్వనికి ,నాయకులకు ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కంకణాల లక్ష్మణ్ ,రాజేశం, భైరి శ్రీనివాస్, రెడ్డి బాలసాని, జీల శేఖర్, భానుచందర్, అంచ సాయి రెడ్డి, కడుదూరి బాల్రెడ్డి ,ఎల్లారెడ్డి రాంప్రసాద్ ,సంజీవ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**క్రమశిక్షణ తో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 14:** పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు



రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ గురువారం గోదావరిఖని వన్ టౌబ్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గొన్నారు.

